TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక :04 ఎడిటర్ : సింగిడి అమృత్ తెలంగాణ మంగళవారం.29.07.2025 పేజీలు : 8, వెల:రూ.1.00

## పత్తి రైతులకు డబ్బులు చెల్లించాలి

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: జోగులాంబ గద్వాల జిల్లా పత్తి రైతులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను నెల రోజుల్లోగా చెల్లించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సీడ్స్ కంపెనీలను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గద్వాల జిల్లా రైతులు సుమారు 50వేల ఎకరాల్లో పత్తి విత్తనాలను సాగు చేశారని తెలిపారు. నెలలు గడిచినా రైతులకు కంపెనీలు డబ్బులు చెల్లించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పత్తి విత్తనాల ఉత్పత్తిలో గద్వాల దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందన్నారు. విత్తన ఉత్పత్తి చేసి కంపెనీలకు ఇస్తే%రైతులకు మాత్రం డబ్బులు ఇవ్వడం లేదని చెప్పారు. ఇప్పటికైనా ఆయా కంపెనీలు తక్షణమే స్పందించి నెలరోజుల్లోగా ఉన్న బకాయిలను రైతులకు చెల్లించి వారిని ఆదుకోవాలని కంపెనీల ప్రతినిధులను ఆదేశించారు. ఆయా కంపెనీల ద్వారా రైతులకు సుమారు రూ.700 కోట్లు బకాయిలు ఉన్నట్టు తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. రైతులు, వారిపై ఆధారపడిన కూలీలు ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. సమావేశంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే కష్ణమోహన్‌రెడ్డి, రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మెన్ సుంకేట అన్వేష్‌రెడ్డి, వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ గోపి, రాష్ట్ర సీడ్స్‌మెన్ అసోసియేషన్ ప్రతినిధులు రామకృష్ణ, ప్రవీణ్, వివిధ కంపెనీల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



ఖమ్మంజిల్లాలో టూరిజంపై దృష్టి సారించండి : మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న వివిధ చారిత్రాత్మక ప్రదేశాలను అభివృద్ధి చేయడంతోపాటు టూరిజం సెక్టార్‌ను బలోపేతం చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి ఖమ్మం టూరిజం అభివృద్ధిపై సమీక్షించారు. ఖమ్మం జిల్లాలో ఏకో, టెంపుల్ టూరిజంను అభివృద్ధి చేసేందుకు తగిన ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. పాలేరు రిజర్వాయర్, నేలకొండపల్లి బౌద్ధస్థూపం, పర్ణశాల, భద్రాచలం టెంపుల్, కిన్నెరసాని ప్రాజెక్టు, కొత్తగూడెం వద్ద హరిత హెూటల్, కనిగిరి హిల్స్, వైరా రిజర్వాయర్, వెలుగుమట్ల అర్బన్ పార్కు, ఖమ్మం ఖిల్లా వద్ద రోప్‌వే, ఖమ్మంలో కొత్తగా ఒక హరిత హెూటల్‌ను నిర్మించేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో టూరిజం శాఖకు చెందిన అధికారులు, జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పర్యటించి తగు కార్యాచరణను రూపొందించాలని సూచించారు. ఖమ్మం పట్టణ సమీపంలో సుమారు 500 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న అటవీ ప్రాంతంలో ఏకో టూరిజానికి సంబంధించిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో టూరిజం కార్పొరేషన్ ఎమ్‌డీ వల్లూరి క్రాంతి, జనరల్ మేనేజర్ ఉపేందర్‌రెడ్డి ఉన్నారు.

## కొనసాగుతున్న 'సృష్టి' దర్యాప్తు

అమృత్ తెలంగాణ: సికింద్రాబాద్‌లోని 'సృష్టి టెస్ట్‌ట్యూబ్ బేబీ సెంటర్' కేసులో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. ఆస్పత్రి నుంచి భారీ సంఖ్యలో ఫైల్స్ సేకరించారు. గతంలో ఐవీఎఫ్‌తోపాటు సరోగసీ పద్ధతిలో సంతానం పొందిన దంపతుల వివరాలు కూడా సేకరించారు. అయితే కొంత మంది స్పందించకపోవడం, ఫోన్ ఎత్తకపోవడం, ఫోన్ కట్ చేయడం, స్విచ్ఛాఫ్ చేయడం వంటి సమస్యలు వారి నుంచి ఎదురైనట్టు పోలీసులు తెలిపారు. నాలుగు రోజులుగా 'సృష్టి' అక్రమాలు ఒక్కొక్కటిగా బయటపడుతుండటంతో భయంతో దంపతులు ఫోన్ కాల్స్‌కు అందుబాటులోకి రాలేదని తెలిసింది. సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌కి సంబంధించి రంగారెడ్డి జిల్లా కొండాపూర్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కూకట్‌పల్లిలో కూడా బ్రాంచీలు ఉన్నట్టు గుర్తించిన పోలీసులు అక్కడ కూడా వివరాలు సేకరిస్తున్నారు.



'గాంధీ' పాత్రపై ఆరా..!

సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రి వైద్యులు కొందరు ప్రయివేటు ఆస్పత్రులు, మెడికల్ షాపులతో కుమ్మక్కవుతున్నట్టు ఎప్పటి నుంచో ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వాస్పత్రుల్లో రోగులకు ఉచితంగా అందించాల్సిన దాదాపు రూ.2లక్షల విలువైన మందులను 2023లో వారాసిగూడలోని ఓ ప్రయివేటు మెడికల్ షాపులో డ్రగ్స్ కంట్రోల్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇంత పెద్ద మొత్తంలో సర్కార్ మందులు లభ్యం కావడం.. దగ్గరలో ఉన్న గాంధీ ఆస్పత్రి నుంచే సరఫరా అయినట్టు అప్పట్లో వార్తలు వచ్చాయి. ఆ మెడికల్ షాపునకు ఆ మందులను ఎవరు సరఫరా చేశారనే విషయాలపై అప్పట్లో డ్రగ్స్ కంట్రోల్ అధికారులు దర్యాప్తు చేపట్టినా.. వివరాలను బయటికి వెల్లడించకుండా గోప్యంగా ఉంచారు. ఇప్పుడు సరోగసీ వ్యవహారంలో మరోసారి గాంధీ ఆస్పత్రికి చెందిన డాక్టర్ ఉండటంతో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ కేసులో అరెస్టు చేసిన 8 మంది నిందితుల్లో గాంధీ ఆస్పత్రిలో పని చేస్తున్న అనస్తీషియా అసిస్టెంట్ ప్రొఫెసర్ నర్గుల సదానందం కూడా ఉన్నారు. డాక్టర్ నమ్రతతో కలిసి ఆయన కూడా ఈ వ్యవహారంలో పాలు పంచుకున్నట్టు తేలడంతో సదానందంను 14 రోజులు రిమాండ్‌కు పంపారు. ఆయన పాత్రపై పోలీసులు విచారణ చేపట్టారు. ప్రభుత్వ అధికారి అయ్యి ఉండి, ప్రయివేటు ఆస్పత్రికి సహాయ సహకారాలు అందించడం వెనుక ఆర్థిక లావాదేవీలు జరిగినట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నిందితులను తమ కస్టడీకి ఇవ్వాలని పోలీసులు సోమవారం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

హెచ్‌ఆర్సీ ఆగ్రహం.. విచారణకు ఆదేశం

సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌లో చేపట్టిన అక్రమ సరోగసీ, శిశువుల విక్రయం పట్ల రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. వివాహమై ఏండ్లు గడుస్తున్నా పిల్లలు పుట్టని దంపతులను ఈ సెంటర్ నిర్వాహకులు డాక్టర్ నమ్రత మోసం చేయడాన్ని హెచ్‌ఆర్సీ తీవ్రంగా పరిగణించింది. ఈ మేరకు నవతెలంగాణతోపాటు ఇతర మీడియాలో ప్రచురితమైన కథనాలకు హెచ్‌ఆర్సీ చైర్మెన్ జస్టిస్ షమీమ్ అఖ్తర్ స్పందించి కేసును సుమోటోగా స్వీకరించి విచారణకు ఆదేశించారు. ఆగస్టు 28వ తేదీలోగా సమగ్ర విచారణ జరిపి నివేదిక అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వ వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ ప్రధాన కార్యదర్శికి నోటీసులు జారీ చేశారు. హైదరాబాద్‌తోపాటు ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో చట్టవిరుద్ధమైన, అనైతికమైన పద్ధతులను సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ నిర్వాహకురాలు డాక్టర్ నమ్రత ఎంచుకోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.

## విమానాశ్రయానికి రాణి రుద్రమదేవి పేరు పెట్టాలి

నయీంనగర్ : అమృత్ తెలంగాణ: వరంగల్‌లో ఏర్పాటు చేసే విమానాశ్రయానికి రాణి రుద్రమదేవి పేరు పెట్టాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. ఆదివారం హనుమకొండ జిల్లా ఎన్జీవోస్ కాలనీలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు దాదాపు 789మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని, రాష్ట్రం ఏర్పడ్డాక రాష్ట్ర ప్రభుత్వం 400 మంది రైతులకు రూ.5 లక్షలు ఇచ్చారని, మిగతా వారికి చట్టపరమైన ఇబ్బందుల వల్ల ఇవ్వలేకపోయారని అన్నారు. మిగతా 389 మందికి తెలంగాణ జాగృతి ద్వారా నెలకు రూ.2500 చొప్పున నాలుగు సంవత్సరాలు ఇచ్చి ఆదుకున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు డిక్లరేషన్ పేరిట ఇచ్చిన హామీలను పూర్తిగా నీరుగార్చిందని అన్నారు. రైతు రుణమాఫీ 50శాతం మాత్రమే చేసిందని, రైతు భరోసాను నామమాత్రంగా వేస్తున్నారని ఆరోపించారు. కవులు రైతును పూర్తిగా మరిచారని అన్నారు. పంటలకు మద్దతు ధర ఎక్కడ అని నిలదీశారు. పంట బీమా, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి లింక్ చేస్తామని అంటున్నారని, ఇది సరైంది కదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా రైతులను మభ్యపెడుతూనే వస్తుందని అన్నారు. ఆగస్టు 6న జయశంకర్ జయంతిని పురస్కరించుకొని వరంగల్‌లో తెలంగాణ జాగృతి వార్షికోత్సవాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు దాస్య వినయ భాస్కర్, మహిళా అధ్యక్షులు మాధవి, జాగృతి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు మరో శుభవార్త..

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన 'ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం' లబ్ధిదారులకు మరో శుభవార్త.. డ్వాక్రా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరైతే రూ.1 లక్ష నుంచి రూ.2 లక్షల వరకు రుణం ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. నిరుపేదలకు గూడు కల్పించే లక్ష్యంతో అమలు చేస్తున్న ఈ పథకంలో లబ్ధిదారులు ఇబ్బంది పడకుండా ఈ రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపింది. ఇప్పటికే కొన్ని జిల్లాల్లో లబ్ధిదారులకు రుణం మంజూరు చేసినట్లు అధికారులు తెలిపారు. ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద ప్రభుత్వం తొలి విడతలో నియోజకవర్గానికి 3,500 చొప్పున 4,16,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసింది. లబ్ధిదారులకు అందించాల్సిన రూ.5 లక్షలను విడతల వారీగా విడుదల చేస్తోంది. పునాది వరకు నిర్మిస్తేనే తొలి విడత సాయంగా రూ.లక్ష జమ చేస్తోంది. అయితే, ఈ పథకానికి ఎంపికైనప్పటికీ పునాది నిర్మించుకునేందుకు ఆర్థిక వెసులుబాటు లేని కుటుంబాలు ఎన్నో ఉన్నాయని ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలో అలాంటి కుటుంబాలకు చెందిన మహిళలు స్వయం సహాయక గ్రూపుల్లో సభ్యులుగా ఉంటే రుణం అందజేస్తోంది.




## సిగాచి పరిశ్రమ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు పెట్టాలి



మెదక్ :అమృత్ తెలంగాణ: సిగాచి పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో 54 మంది కార్మికులు మృతి చెందడానికి కారణమైన యాజమాన్యంపై క్రిమినల్ కేసులు పెట్టి అరెస్టు చేయాలని, మృతుల కుటుంబాలకు వెంటనే కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు డిమాండ్ చేశారు. సోమవారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఎదుట సిగాచి బాధిత కుటుంబ సభ్యులతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు.

దారుణమైన ప్రమాదం జరిగి అనేక మంది మరణించగా, ఇంకొందరు తీవ్రంగా గాయాలపాలైన ఘటన జరిగిన తర్వాత కంపెనీ యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరు బాగలేదన్నారు. కంపెనీ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారాన్ని కంపెనీ యాజమాన్యం నుంచి 15 రోజుల్లో అందేలా చర్యలు తీసుకుంటామని సీఎం హామీ ఇచ్చి నెల రోజులైనా ఎందుకు డబ్బులు ఇప్పించలేదని ప్రశ్నించారు. తీవ్రంగా గాయపడ్డ కార్మికులకు రూ.50 లక్షలు, తక్కువ గాయాలైన వారికి రూ.25 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ, ఏపీతో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికుల కుటుంబ సభ్యులు సంగారెడ్డికి వచ్చి వెళ్లాలంటే రూ.20 వేల ఖర్చు అవుతున్నందున చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. చనిపోయిన వారి పేర్లు, ఎవరెవరికి ఎంత సాయం చేశారో.. గాయపడిన వారికి ఎంత ఇచ్చారనే వివరాల్ని ప్రభుత్వం ఎందుకు దాచిపెడుతుందని ప్రశ్నించారు.

యాజమాన్యం పూర్తి నిర్లక్షంగా వ్యవహరించిందని ఫిర్యాదు చేసినా ఎందుకని యాజమాన్యాన్ని రేవంత్‌రెడ్డి కాపాడుతున్నారని ఆరోపించారు. కంపెనీతో ఉన్న లాలూచీ ఏమిటో బయటపెట్టాలని డిమాండ్ చేశారు. మృతదేహాలు ఇవ్వకుండా 8 మంది మిస్సింగ్ అంటూ ఎందుకు వేధిస్తున్నారన్నారు. వారికి వెంటనే డెత్ సర్టిఫికెట్స్ ఇచ్చి ఆ కుటుంబాలకు పరిహారం ఇచ్చి ఆదుకోవాలని తెలిపారు. 54 మంది కార్మికులు చనిపోతే ఎందుకు యాజమాన్యంపై చర్యలు తీసుకోవడం లేదో చెప్పాలన్నారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాదం జరిగి 150 రోజులైనా శవాలు దొరకలేదని, సిగాచిలోనూ 8 మంది శవాలు ఇంత వరకు లభించలేదని తెలిపారు. సోషల్ మీడియాలో పోస్టులు పెడితే జైలుకు పంపే ప్రభుత్వం..

ఎంతో మంది కార్మికుల్ని బలితీసుకున్న సిగాచి యాజమాన్యాన్ని ఎందుకు అరెస్టు చేసి జైలుకు పంపట్లేదని నిలదీశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు సునీతా లక్ష్మారెడ్డి, మాణిక్‌రావు, చింత ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్, డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్, మాజీ జెడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ల చేతుల్లో చదువు

హనుమకొండ చౌరస్తా :అమృత్ తెలంగాణ: నేడు చదువు కార్పొరేట్ కబంధ హస్తాల్లో చిక్కుకున్నదని, చదువుకునే రోజుల నుంచి చదువు కొనుక్కునే పరిస్థితులు వచ్చాయని సినీనటులు, దర్శకులు పీపుల్ స్టార్ ఆర్. నారాయణ మూర్తి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో 'యూనివర్సిటీ.. పేపర్ లీకేజ్' సినిమా వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎక్కడ చూసినా పేపర్ లీకేజీ అనేది సర్వసాధారణంగా మారిందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగ పరీక్షల పేపర్ లీక్ అవ్వడం, ఎంబీబీఎస్, ఇంజనీరింగ్ విద్యార్థుల పరీక్ష పత్రాలు లీక్ అవ్వడం అంటే సమాజాన్ని నాశనం చేయడమేనని అన్నారు. సేవా రంగంగా ఉండాల్సిన విద్యారంగాన్ని పూర్తిగా వ్యాపార రంగంగా మార్చారని ఆరోపించారు. తన సినిమాని ప్రజలు, కవులు, కళాకారులు, మేధావులు, నిరుద్యోగులు, విద్యార్థులు అధిక సంఖ్యలో చూసి విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ, తదితర విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ.. సామాజిక అసమనతలపై, విద్య, వైద్యం, క్లాసిఫికేషన్, క్యాస్టిఫికేషన్ అంశాలపై సినిమాలు తీస్తూ తన జీవితాన్ని కళామ్మ తల్లికి అంకితం చేసి, పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నారాయణ మూర్తి పాటుపడుతున్నారని అన్నారు. సినిమా రూపంలో ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ వెండితెరపై దశాబ్దాలుగా ప్రజల జీవితాల్లో ఎదుర్కొంటున్న సమస్యలను కండ్లకు కట్టినట్టు చూపించారని తెలిపారు. కార్పొరేట్ కబంధహస్తాల్లో చిక్కుకున్న చదువుపై చిత్రాన్ని రూపొందించారని, అందరూ ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కళ్యాణ్, నాయకులు వినరు, హర్షద్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల చరణ్, జిల్లా సహాయ కార్యదర్శి కసరబోయిన రవితేజ, జిల్లా సమితి సభ్యులు వినరు, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు వంశీకృష్ణ, యూనివర్సిటీ అధ్యక్షులు విజరు తదితరులు పాల్గొన్నారు.





## నిండుకుండలా నాగార్జునసాగర్ ప్రాజెక్టు

నాగార్జునసాగర్ :అమృత్ తెలంగాణ: శ్రీశైలం నుంచి నాగార్జునసాగర్‌కు పెద్దఎత్తున వరద నీరు వస్తుండటంతో జలాశయం నిండుకుండలా ఉంది. ఎగువ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తుండటంతో శ్రీశైలం ప్రాజెక్టులోకి భారీగా నీరు చేరుతోంది. అంతేమేర దిగువన సాగర్‌కు విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్ జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు గాను సోమవారం రాత్రికి 585 అడుగుల వరకు నీరు చేరింది. మంగళవారానికి 586 అడుగులు దాటనుంది. మంగళవారం ఉదయం సాగర్ డ్యామ్ గేట్లను ఎత్తనున్నారు. కుడి కాలువ ద్వారా 5394 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 6634 క్యూసెక్కులు, ప్రధాన జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ద్వారా 28,785 క్యూసెక్కులు, ఎస్ఎల్బీసీ ద్వారా 1800 క్యూసెక్కులు, వరద కాలువ ద్వారా 300 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. మంగళవారం ఉదయం సాగర్ డ్యాం గేట్లను ఎత్తనుండటంతో పర్యాటకుల సంఖ్య పెరగనుంది. శ్రీశైలం జలాశయానికి జూరాల, సుంకేశుల నుంచి 2,42,724 క్యూసెక్కుల వరద వస్తోంది. దీంతో 1,47,195 క్యూసెక్కుల నీటిని నాగార్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం డ్యాం స్పిల్‌వే ద్వారా నాలుగు గేట్లను 10 అడుగుల మేరకు ఎత్తి 1,08260 క్యూసెక్కులు, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ నుంచి 20 వేల క్యూసెక్కులు, ఎడమగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 31,581 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం పూర్తిస్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం 882.80 అడుగుల వద్ద ఉన్నది.



# రేషన్ కార్డులు పంపిణీ చేసిన బిజెఎల్పి నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి




రేషన్ కార్డులు పంపిణీ చేసిన బిజెఎల్పి నేత ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి



రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతున్న బీజేఎల్పి నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి జూలై 28 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలానికి చెందిన 877 మంది లబ్ధిదారులకు మండల కేంద్రంలోని రైతువేదికలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు రావుల రాంనాథ్, మండల అధ్యక్షులు నరేందర్, నాయకులు శ్రీకాంత్ రెడ్డి, దత్తురాం, సుధాకర్, అర్జున్, ఆర్డీవో రత్నా కళ్యాణి, ఎమ్మార్వో శ్రీకాంత్, నాయకులు హన్మండ్లు, గంగాధర్, తో పాటు మండల నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఝరి గ్రామస్తుల రోడ్డు దిగ్బంధనంతో దిగి వచ్చిన ఎమ్మెల్యే

## వంతెన నిర్మాణానికి అంచనాలు తయారు చేయండి...

## అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే రామారావు పటేల్....



వంతెనను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

నిర్మల్ జిల్లా తానూర్ జులై 28 అమృత్ తెలంగాణ తానూర్ మండలంలోని భారీ వర్షాలకు ఝూరీ వంతెన మునిగి రాకపోకలకు ఇబ్బందులు కలగడం తో వంతెన నిర్మాణనికి అంచనాలు తయారు చేయాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అధికారులను అదేశించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఝూరీ గ్రామస్తులు ఇబ్బందులు పడడం తో వంతెన వద్దకు చేరుకొని అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. త్వరలో సంబంధిత శాఖ మంత్రి వద్దకు వెళ్లి సమస్యను ఫరిష్కరిస్తానన్నారు. గ్రామస్తులతో కలిసి మంత్రి వద్దకు వెళ్ళానున్నట్లు చెప్పారు. నాలుగు రోజుల్లో ఎస్టిమేట్ వేసి ఇవ్వాలని అధికారులను అదేశించారు. గత పది సంవత్సరాలు గా సమస్యను ఫరిష్కరించని

పాలకులు ఇప్పుడు వంతెన కు నిధులు మంజూరు చేయిస్తానని చెప్పడం విడ్డురంగా ఉందన్నారు. గతం లో పదేళ్ల పాటు ఉన్న పాలకులు సమస్య ను ఎందుకో పరిస్కరించలేదో సమాధానం చెప్పాలన్నారు.

# బైకును ఢీ కొట్టిన బస్సు.....

ప్రమాదంలో మృతి చెందిన ఆశ్రమ పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయుడు ఆడే నరేష్......

రోడ్డు కాదు యమలోక మార్గం ఇది........

వరుస ప్రమాదాలకు నిలయంగా మారుతున్న భైంసా బాసర ప్రధాన జాతీయ రహదారి.......

వరుస ప్రమాదాలకు నిలయంగా మారుతున్న భైంసా బాసర ప్రధాన జాతీయ రహదారి.......



ప్రమాదం జరిగిన సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు



ప్రమాదంలో మృతి చెందిన ఆశ్రమ పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయుడు ఆడే నరేష్......




బైకును ఢీ కొట్టిన బస్సు



భైంసా నుండి బాసర రోడ్డుపై వెళ్లాలంటే ఏ ప్రమాదం ఎప్పుడు ముంచుకొస్తుందోనని భయంతో భయంతో రోడ్డుపై వెళ్తున్న వాహనదారులు

నిర్మల్ జిల్లా భైంసా జూలై 28 అమృత్ తెలంగాణ భైంసా నుండి బాసర వరకు వెళ్లే ప్రధాన జాతీయ రహదారిపై వాహనలు యాక్సిడెంట్ల రూపంలో రోజుకో రోడ్డు ప్రమాదం జరుగుతూ రోడ్డుపై వెళ్తున్న వారి ప్రాణాలు గాలిలో కలిసిపోవడం సర్వ సాధారణమైపోయింది ఒక ప్రమాదం జరిగి మర్చిపోకముందే మరుసటి రోజు మరొక మృతుఘటన రహదారి పైన చోటు చేసుకుంటుంది వాహనదారులు ఆ మార్గం గుండా ప్రయాణించాలంటే తమ ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకుని ప్రయాణించాల్సిందే అన్న రీతిలో తీవ్ర ఆందోళనలకు గురిచేస్తుంది వరుసగా గత వారం రోజుల వ్యవధిలోని ఐదుగురు ఈ రోడ్డుపై రోడ్డు ప్రమాదంలో తమ ప్రాణాలను కోల్పోవడం జరిగింది ఈ రోడ్డు ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటిదాకా జరిగినటువంటి రోడ్డు ప్రమాదాలు ఎన్నో అని చెప్పుకోవాలి రోడ్డు నిర్మాణ కాంట్రాక్టర్ సరైన చర్యలు తీసుకోకపోవడంతో వరుసగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని కల్వర్టు బ్రిడ్జి పై నుండి తండ్రి కూతురు రోడ్డు ప్రమాదానికి గురై బ్రిడ్జి కింద పడడంతో తండ్రి అక్కడికక్కడే మృతి చెంది కూతురు కాల్లు ఇరిగి పోవడం జరిగింది ఆమె భైంసా ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యం పొందుతుంది అది మరవకముందే సోమవారం ముథోల్ ఆశ్రమ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు ఆడే నరేష్ 45 ఆయన ప్రయాణిస్తున్న బైకును బస్సు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది ప్రతిరోజు ఏదో ఒక ప్రమాదం జరుగుతూనే ఉంది ప్రమాదాలు జరిగి ఇద్దరిని బలిగొన్న సంఘటన తీవ్ర ద్రిగ్బాంతికి గురిచేస్తుంది ఇలాగ కొనసాగితే ఆ రోడ్డుపై ప్రయాణం సాగించాలంటే వాహనదారులు తీవ్ర భయాందోళన చెందుతున్నారు వరుస ప్రమాదాలకు రోడ్డు పనులు పూర్తి కాక పోవడమే కారణమని కాంట్రాక్టర్ సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడంతోనే ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయని కల్వర్టుల నిర్మాణం వద్ద సరైన రోడ్డు సూచికలు ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని ప్రజలు ప్రయాణికులు సంబంధిత అధికారులను వేడుకుంటున్నారు సంబంధిత అధికారులు ఇప్పటికైనా కాంట్రాక్టర్ను మందలించి తగు జాగ్రత్తలు తీసుకునే విధంగా చూడాలని ప్రమాదాలను నివారించాలని కోరుతున్నారు

# గ్రంథాలయాల డిజిటలైజేషన్ కు కృషి చేస్తా:- జిల్లా చైర్మన్ మల్లెపూల నర్సయ్య



అదిలాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ సన్మానిస్తున్న దృశ్యం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఆదిలాబాద్:- జిల్లాలోని అన్ని గ్రంథాలయాలను డిజిటలైజేషన్ చేసేందుకు తన వంతు కృషి చేస్తానని ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ నూతన చైర్మన్ మల్లెపూల నర్సయ్య అన్నారు. సోమవారం తెలంగాణ గజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు శివకుమార్ నేతృత్వంలో గజిటెడ్ అధికారుల సంఘం నేతలు ఆయనను కలిసి చైర్మన్ గా ఎన్నికైనందున శాలువా, పూల బొకే తో సత్కరించారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువత కోసం వారికి కావలసిన సిలబస్, సమాచారం అందుబాటులోకి తెచ్చేందుకు జిల్లాలోని అన్ని గ్రంథాలయాల డిజిటలైజేషన్ కు తాను కృషి చేస్తానని పేర్కొన్నారు. అదేవిధంగా పాఠకుల కోసం అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉండేలా చూస్తానని అన్నారు. అనంతరం తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు శివకుమార్ మాట్లాడుతూ ఉన్నత విద్యావంతుడైన నర్సయ్యను జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ గా నియమించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన నేతృత్వంలో జిల్లాలోని గ్రంథాలయాలు పాఠకుల అభిరుచి మేర అభివృద్ధి చెందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి డాక్టర్ రామారావు, అసోసియేట్ అధ్యక్షులు ప్రవీణ్, ఉపాధ్యక్షులు రాజేష్, వామన్ రావు, అరుణ, సంయుక్త కార్యదర్శి అనిల్, కోశాధికారి రోడ్డ శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్ జైపాల్ తదితరులు పాల్గొన్నారు

# బాధితుల సమస్యలకు సత్వరమే పరిష్కారం చూయించాలి - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.

ప్రజలలో పోలీసుల పట్ల నమ్మకం పెరిగే విధంగా

పరిష్కారం చూపాలని సిబ్బందికి ఆదేశాలు.

సోమవారం ప్రజా ఫిర్యాదుల రోజున నిర్వహించిన జిల్లా ఎస్పీ.

జిల్లా నలుమూలల నుండి పోలీసు ముఖ్య కార్యాలయానికి ప్రజల రాక

సమస్యలు విని పరిష్కారానికి అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు.

జిల్లా ఎస్పీకి నేరుగా సమస్యలను తెలియజేసిన 63 ఫిర్యాదుదారులు



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ కుటుంబ సమస్యలు, కేసుల పై అభ్యర్థనలు, భూ సమస్యలు, పత్రాల ఫోర్జరీ సమస్యల తో అధికంగా ప్రజా ఫిర్యాదులు సోమవారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నందు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ప్రజల ఫిర్యాదులకై ప్రత్యేకంగా గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి ప్రజలు పెద్ద ఎత్తున జిల్లా ఎస్పీకి నేరుగా సమస్యలను విన్నవించుకున్నారు. సమస్యలను విన్న వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాల వచ్చి ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. బాధితులకు సరైన సమయంలో న్యాయం జరిగినప్పుడు పోలీసుల పట్ల గౌరవం నమ్మకం మరింత పెరుగుతుందని తెలిపారు. సక్రమమైన విచారణ చేపట్టి సరైన బాధితులకు సరైన న్యాయం చేకూర్చాలని తెలిపారు. ఫిర్యాదుదారులలో ఎక్కువగా భూ సమస్యలతో బాధపడుతున్న వారు, ఫోర్జరీ పత్రాలు, భూములను ఆక్రమించుకోవడం నకిలీ పత్రాలను సృష్టించడం లాంటి వారు అదే విధంగా కుటుంబ సమస్యలు, కుటుంబ కలహాలు, కోర్టు కేసులు కేసుల పరిష్కారాలపై నివేదికలను ప్రత్యేకంగా జిల్లా ఎస్పీ కి సమర్పించి బాధితులు సమస్యలను విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో సీసీ కొండరాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత, సిబ్బంది వామన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ.....

నవీపేట్ మండల చైర్మన్ డి రాకేష్, తన సొంత డబ్బులతో

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నుల పంపిణీ:-.......

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న

ఎస్.జె.డబ్ల్యూ.హెచ్.ఆర్.సి రాష్ట్ర ప్రతినిధి డాక్టర్ సాప పండరి



ఎస్.జె.డబ్ల్యూ.హెచ్.ఆర్.సి నవీపేట మండల చైర్మన్ డి రాకేష్ ను సన్మానిస్తున్న పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి, నవీపేట్ మండల విద్యాధికారి అశోక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరరావు,ఉపాధ్యాయ బృందం




విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న డాక్టర్ సాప పండరి



డాక్టర్ సాప పండరిని సన్మానిస్తున్న పి పి.ఆర్.టి.యు జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి, నవీపేట్ మండల విద్యాధికారి అశోక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరరావు, ఉపాధ్యాయ బృందం

నిజాంబాద్ జిల్లా నవీపేట్ జూలై 28 అమృత్ తెలంగాణ తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం చైర్మన్ డాక్టర్ సాప పండరి ఆధ్వర్యంలో నవీపేట మండల చైర్మన్ డి.రాకేష్ తన స్వంత ఖర్చులతో అభంగపట్నం ఉన్నత పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్,పెన్నులు అందించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ సాప పండరి మాట్లాడుతూ, రాకేష్, యొక్క సేవలను మాటల రూపంలో చెప్పలేమని,రాతల రూపంలో రాయలేమని, ఎంత వర్ణించినా తక్కువేనని,అనేక సేవా కార్యక్రమాలలో ముందుంటున్న వ్యక్తి అని, కరోనా సమయంలో 50 రోజులు కుటుంబ సభ్యులకు దూరంగా ఉండి, బాటసారులకు, అభాగ్యులకు అన్నదానం చేశారని, అదే విధంగా కష్టం వచ్చిన ప్రతి చోట, సామాన్యులకు అండగా నిలబడి తన ఔన్నత్యాన్ని చాటుకున్న గొప్ప మహానుభావుడని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా పాల్గొన్న పి.ఆర్. టి.యు నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి, మాట్లాడుతూ ఎస్. జె. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి ఆర్గనైజేషన్ డాక్టర్ సాప పండరి, దూర ప్రాంతం నుండి వచ్చి సేవలు అందించడం అభినందనీయమని, సేవా కార్యక్రమాలు చేస్తున్న రాకేష్, మునుముందు ఇంకా ఎన్నో సేవ కార్యక్రమాలు నిర్వహించాలని చేసే ప్రతి సేవా కార్యక్రమాన్ని అనునిత్యం గమనిస్తున్నామని,స్వార్థం,ఈర్ష్య, రాగద్వేషాలు లేని సజ్జనుడని అన్నారు.నవీపేట మండల విద్యాధికారి అశోక్, మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరరావు, మా పాఠశాలను ఎంచుకొని, విచ్చేసిన ప్రతినిధులకు ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాసర మండల ప్రతినిధి దయాకర్, నవీపేట్ మండల డైరెక్టర్ గైని రాజేశ్వర్, మరియు పి.ఆర్.టి.యు మండల అధ్యక్షులు భూమన్న,జనరల్ సెక్రటరీ శివకుమార్ ఉపాధ్యాయ బృందం సుధాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రాజేంద్రప్రసాద్, మహిళా ఉపాధ్యాయ బృందం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీమతి శ్రీ వినోద పలువురు గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

గంగాధర : వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధుల పట్ల వైద్యులు, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఐఏఎస్ ఆఫీసర్, కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్పెషల్ ఆఫీసర్ సర్పరాజ్ అహ్మద్ సూచించారు. గంగాధర మండలం మధురా నగర్ చౌరస్తాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఐఏఎస్ ఆఫీసర్ సర్పరాజ్ అహ్మద్ సందర్శించారు. ఆస్పత్రిలోని పరిసరాలను, రోజువారి ఓపి ఫైల్స్ ని ఆయన పరిశీలించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, వైద్యులు, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించి మందులు అందించాలన్నారు. అనంతరం చౌరస్తాలోని పలు ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసి ఫైల్స్ ను పరిశీలించారు. ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసి యూరియా నిల్వలను చెక్ చేశారు. ఈపివోస్ మిషన్ ఆన్లైన్ లో ఫిజికల్ డేటా చెక్ చేసి యూరియా అమ్ముతున్న విధానాన్ని పరిశీలించారు. ఎరువుల స్టాక్ బోర్డుని చెక్ చేశారు. టోల్ ఫ్రీ నెంబర్ ఉందా లేదా అని ఆరా తీసిన ఆయన ఎరువుల దుకాణాల్లో నాణ్యత లేని నకిలీ మందులు అమ్మితే రైతులు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఐఏఎస్ సర్పరాజ్ అహ్మద్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రియదర్శిని, ఆర్డీవో, ఎంపీడీవో దమ్మని రాము, తహసీల్దార్ అనుపమరావు, పీహెచ్ సీ వైద్యాధికారి శ్వేత, అధికారులు పాల్గొన్నారు.

# ఆగస్ట్ 5 న STU భవన్ లో జాబ్ మేళా






అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : తెలంగాణ ప్రభుత్వ టాస్క్ ఆర్గనైజేషన్ టాస్క్ స్టేట్ ఆర్గనైజేషన్ ప్రదీప్ కుమార్, ఆధ్వర్యంలో నిర్వహించనున్న జాబ్ మేళా కార్యక్రమానికి సంబంధించి జిల్లా కలెక్టర్ రాజర్షి షా సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పోస్టర్ ను విడుదల చేసి సమావేశం లో మాట్లాడుతూ జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఆధ్వర్యంలో వచ్చే నెల ఆగస్ట్ 5 న STU భవన్ లో ఉదయం 10.30 గంటలకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళా లో దాదాపు 20 IT, Non-IT కంపెనీలు వివిధ రంగాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. SSC నుండి PG వరకూ అర్హత కలిగిన యువతకు

టెక్నికల్ , నాన్ టెక్నికల్ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని తెలిపారు. అభ్యర్థుల భాగస్వామ్యాన్ని పెంచేందుకు సంబంధిత అధికారులు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్స్, ఇతర సంస్థల ప్రతినిధులు కృషి చేయాలని ఆయన సూచించారు. ఆసక్తి గల అభ్యర్థులను ప్రోత్సహించి జాబ్ మేళాలో భాగస్వామ్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉపాధి కల్పన శాఖ, క్రీడా శాఖ, మున్సిపల్ సమన్వయం తో పనిచేసి కౌంటర్లను ఏర్పాటు చేయాలని, ఎలాంటి లోటుపాట్లకు తావివ్వకుండా ముందస్తు ఏర్పాట్లు చేసి విజయవంతం చేయాలనీ ఆదేశించారు అనంతరం వర్షాల వలన ఎలాంటి సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని, 200 హ్యాబిటేశన్ల పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి, సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, వర్షాలు తగ్గుముఖం పట్టగానే సీజనల్ వ్యాధులు ఎక్కువవుతాయని, అన్ని phc లలో వైద్య సిబ్బంది, మందుల స్టాక్ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ట్రైనీ కలెక్టర్ సలోని ,DPO రమేష్, మున్సిపల్ కమిషనర్ సీవీయన్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# దాతల సకారంతో జిల్లాలు దాటుతూ.... నిరుపేదల ఆకలి తీర్చుతున్న ఫుడ్ బ్యాంక్



నిర్మల్ జిల్లా బాసర జూలై 28 అమృత్ తెలంగాణ బాసర కు చెందిన ఒక దాత ఆర్థిక సహాయంతో గడ్ చంద, గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ శ్యాంసుందర్, ఆర్థిక సహాయంతో సోమవారం రోజు నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండలంలోలి చుట్టుపక్కల అక్కడ అక్కడ గల యాచకులకు..నిరుపేదలకు దాదాపు 110 మందికిలి ఫుడ్ బ్యాంక్ భైంసా ఆధ్వర్యంలో వ్యవస్థాపకులు యం ఆంజనేయులులి అన్నదానం చేసి ఆకలి తీర్చడం జరిగింది.ఈ అన్నదాన కార్యక్రమానికి సహాయం అందించిన దాతలకు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ

ప్రతి ఒక్కరూ వారి వారి పుట్టిన రోజు సందర్భంగా..పెళ్లి రోజు సందర్భంగా వృదా కర్చు చేయకుండా నిరుపేదలకు ఆకలి తీర్చాలని మా అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ యం ఆంజనేయులు ప్రత్యేక విజ్ఞప్తి చేయడం జరిగిందిలి.ఈ కార్యక్రమంలో యం సుకుమార్,అరవింద్ పాల్గొన్నారు.



నిరు పేదలకు అన్నదానం చేస్తున్న ఫుడ్ బ్యాంక్ అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ యా౦ ఆంజనేయులు

# ప్రతిష్టాత్మక పథకాల అమలులో వేగం పెంచాలి.

## క్షేత్రస్థాయిలో చురుకుగా పని చేయాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.





అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ ప్రతిష్టాత్మక ప్రభుత్వ పథకాల అమలు పక్కాగా జరిగేలా అధికారులు క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌తో కలిసి ఆమె ప్రజల వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, సమస్యలు పరిష్కరించాలని అన్నారు అనంతరం కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, సంబంధిత శాఖల అధికారులు నిరంతరంప్రభుత్వ వసతిగృహాలు, పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఎరువులు-విత్తనాల దుకాణాలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, రేషన్ కార్డుల జారీ, వనమహోత్సవం, ఫీవర్ సర్వేలు, వెటర్నరీ క్యాంపులు, పీఎం ఆవాస్ యోజన వంటి కార్యక్రమాలను అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో మండలాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాల ప్రభావిత ప్రాంతాల్లో తహసీల్దార్లు, ఎంపీడీఓలు, పోలీస్ అధికారులు పర్యటించి పరిస్థితిని సమీక్షించాలని పేర్కొన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల నివారణకు వైద్య, పంచాయతీ, మున్సిపల్ శాఖల మధ్య సమన్వయం అవసరమని చెప్పారు. బాధితులకు వెంటనే వైద్యం అందించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులదేనని స్పష్టం చేశారు. ప్రతి ఓపి రోగికి జ్వరాల పరీక్షలు చేయాలని, ముందస్తు వైద్యం అందించాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి శుక్రవారం స్కూల్ డే నిర్వహించాలని, వంటకాలు మెనూ ప్రకారం తయారవుతున్నాయా, కూరగాయల నాణ్యత, వంట సరుకుల పరిశుభ్రత వంటి అంశాలను ప్రత్యేక అధికారులు పరిశీలించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగంగా కొనసాగుతున్నదని, గ్రౌండింగ్ ప్రక్రియను మరింత ముమ్మరంగా చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో వివిధ జిల్లా శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని... ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, అన్నారు



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న ఆలయ కమిటీ

నిర్మల్ జిల్లా తానుర్ జులై 28 అమృత్ తెలంగాణ శ్రావణమాసం తొలి సోమవారం రోజున తానూర్ మండలంలోని బోరెగాం గ్రామంలో ప్రసిద్ధి గాంచిన బాలాజీ గుట్ట మందిరన్ని దర్శించుకున్న స్థానిక ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, ఆయన మేన అల్లుడు శివాజీ పటేల్, నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.



ఆలయ కమిటీ వారు వారికి సాదరంగా ఆహ్వానం పలికారు. ఆలయం లోపల అర్చకులు నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ప్రజలు దత్తాత్రేయ, బాలాజీ స్వామి వారి ఆశీస్సులతో సకాలంలో వర్షాలు కురిసి సమృద్ధిగా పంటలు పండాలని ప్రజలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన కార్డులు పేదలకు వరం.జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.





అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ :అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులను అందిస్తామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. సోమవారం సారంగాపూర్ మండలంలోని కౌట్ల గ్రామ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డితో కలసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం మంజూరు చేసిన నూతన రేషన్ కార్డులు ucch tari frnd frnds పేర్లను చేర్చడం జరిగిందని తెలిపారు. ఇంకా అర్హులైన వారు మిగిలి ఉంటే మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డులు అందించాలన్న రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం అభినందనీయం అన్నారు. రేషన్ కార్డులు లేక ఇప్పటివరకు ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు రానివారికి వెంటనే మంజూరు చేయాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ ఆది, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, తహసీల్దార్ శ్రీదేవి, ఎంపీడీవో లక్ష్మీకాంత్, ఇతర అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీజేపీ లో చేరుతున్నారని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు



అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ : ఆదిలాబాద్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జైనథ్ మండలం ఆనంద్పూర్, సాత్నాల మండలం సాంగ్వి గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతలు ఎమ్మెల్యే సమక్షంలో బిజెపిలో చేరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. అన్ని రాష్ట్రాలతో సమానంగా తెలంగాణ రాష్ట్రానికి సైతం కేంద్ర



కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

ప్రభుత్వం నిధులు కేటాయిస్తూ అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. బిజెపిలో పనిచేయడం అంటే దేశ రక్షణ చేయడం అని పేర్కొన్నారు. యువత బిజెపిలో చేరడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నాయకులు సుభాష్. రమేష్ అశోక్ రెడ్డి. విశాల్. రాకేష్ రెడ్డి. రోహిదాస్.సురేష్. లచ్చన. శ్రీనివాస్ . తదితరులు పాల్గొన్నారు

# గడువు చెల్లిన ఎరువులు అమ్మితే కఠిన చర్యలు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ సారంగాపూర్ మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఎరువులు, విత్తనాల దుకాణాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్లు, రసీదు పుస్తకాలు తదితరాలను పరిశీలించారు. వానాకాలం సాగు సమయంలో రైతులకు ఎరువులు, విత్తనాల అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రైతుల అవసరాల మేరకు సరిపడే నిల్వలు ఉండేలా పర్యవేక్షణ నిర్వహించాలని ఆదేశించారు. రైతులను మోసం చేసే చర్యలకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గడువు ముగిసిన, నాణ్యతలేని ఎరువులు లేదా విత్తనాలు విక్రయిస్తే సంబంధిత విక్రేతలపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ తనిఖీలో జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, సంబంధిత అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# మామడ మండలం కమల్కోట్ గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ "ప్రతి గ్రామం – ప్రతి పౌరుడు– నేర నివారణలో భాగస్వామి కావాలి' – పోలీసులు జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ దిశానిర్దేశాల మేరకు ఈరోజు మామడ మండలం కమల్కోట్ గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది ఈ కార్యక్రమంలో అనుమతులు లేకుండా నడుపుతున్న (70) ద్విచక్రవాహనాలు, (01) ఆటోమొబైల్ వాహనాలు స్వాధీనం చేసుకొని, సంబంధిత నిబంధనల ప్రకారం జరిమానాలు విధించడమైనది. ఈ సందర్భంగా నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీనా ఐపీఎస్ మాట్లాడుతూ – సైబర్ నేరాలు, ట్రాఫిక్ సమస్యలు,నిషేధిత మత్తు పదార్థాల వినియోగం,CCTV కెమెరాల ప్రాముఖ్యత,మద్యం సేవనం, మైనర్ల చేత వాహనాల నడపడం వంటి సామాజిక మలినతలపై విపులంగా వివరణనిచ్చారు.అలాగే ఆస్తి సంబంధ నేరాల నివారణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకం అని స్పష్టంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ ఏ ఎస్పీ రాజేష్ మీన ఐపిఎస్ తో పాటు, సోన్ ఇన్స్పెక్టర్ గోవర్ధన్ రెడ్డి, మామడ ఎస్ఐ అశోక్, లక్ష్మణా చందా ఎస్ఐ శ్రీనివాస్, మిగతా పోలీస్ స్టేషన్ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతమే ఆర్జీపీఆర్ ఎస్ లక్ష్యం - స్టేట్ ఇంచార్జ్ కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయాన్నిసందర్శించిన సుభాష్ యాకరణ్



సమావేశంలో మాట్లాడుతున్న ఆడే గజేందర్

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ : ఆదిలాబాద్ : గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయడమే రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ లక్ష్యమని ఆర్ జీపీఆర్ఎస్ జాతీయ కార్యదర్శి ,తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఇంచార్జి సుభాష్ యాకరన్ అన్నారు. సోమవారం ఆదిలాబాద్ జిల్లా పర్యటన లో భాగంగా పట్టణంలోని కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయాన్ని సందర్శించారు. స్థానిక కాంగ్రెస్ శ్రేణులు ఆయనకు పూల బొకేలతో ఘన స్వాగతం పలికారు. ఆర్జీపీఆర్ ఎస్ ద్వారా గ్రామస్థాయిలో ప్రజల్లోకి వెళ్తూ, వారి సమస్యల్ని తెలుసుకొని



అవి తీర్చడం ప్రజల్లో పార్టీ పట్ల నమ్మకం కలుగుతుందని ఆయన అన్నారు. దీంతో గ్రామస్థాయిలో పార్టీ బలోపేతం అవుతుందని తెలిపారు.ఇది పార్టీలో పని చేయాలనుకునేవారికి ఒక్క గొప్ప అవకాశమని ఆసక్తి ఉన్నవారు మండల కన్వీనర్లుగా, గ్రామ కన్వీనర్లుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. దీని ద్వారా భవిష్యత్ లో పార్టీలో గాని ప్రజల్లో వారికి మంచి పేరు వస్తుందని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్జీపీఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు ఆడె గజేందర్ ,నాయకులు గిమ్మ సంతోష్, లోక ప్రవీణ్ రెడ్డి , మునిగెల విఠల్ ,కలాల శ్రీనివాస్, రామ్ కుమార్ , చంద్ర షావ్,దేవిదాస్ చారి, డేరా కృష్ణారెడ్డి , అఖిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముధోల్ లో గ్రోమోర్ కేంద్రం తనిఖీ..

ముధోల్ :అమృత్ తెలంగాణ: నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లో గల మన గ్రోమోర్ ఎరువులు, పురుగు మందుల, దుకాణం ను ముధోల్ ఎస్ఐ బిట్ల పెర్సిస్, వ్యవసాయ అధికారి రచన సోమవారం తనిఖీ చేశారు. పురుగుమందులు, ఎరువులను పరిశీలించారు. పలు వివరాలను మన గ్రోమోర్ మేనేజర్ యోగేష్ ని అడిగి తెలుసుకున్నారు. ఎరువులు, మందులు కొనుగోలు చేసిన రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సేవలు అదించాలని సూచించారు.

# కె ఆర్ కె కాలని లో ఉన్న బస్తీ దవాఖానా ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా.





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి సోమవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆకస్మికంగా జిల్లా కేంద్రంలోని కె ఆర్ కె కాలనీ లో ఉన్న బస్తీ దవాఖాన – ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్శనలో దవాఖానలో సరిపడినంత మందుల స్టాక్ ఉందో లేదో అనే విషయాన్ని పరిశీలించారు. అలాగే రోగులకు అందుతున్న వైద్య సేవల నాణ్యత పై అధికారులను ప్రశ్నించారు. దవాఖాన నిర్వహణకు సంబంధించిన రిజస్టర్లను , రోగుల నమోదు వివరాలను, ఔషధాల జాబితాను , స్టోర్ రూమ్, అటెండెన్స్ రిజిష్టర్, , ప్రయోగశాల పరీక్షలు నమోదు చేస్తున్నది లేనిది , మందులు ప్రాపర్ గా ఉన్నాయా లేవా , ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందుబాటులో ఉన్నాయా లేదో చెక్ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడుతూ వైద్యసేవలు అందిస్తున్న తీరును అడిగి తెలుసుకొని, వర్షాకాలం లో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పరిశుభ్రత పాటిస్తూ శుభ్రంగా ఉనాడాలని సూచించారు వైద్యసిబ్బంది తో మాట్లాడి, వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని, ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలనే దిశగా కొన్ని సూచనలు చేశారు. ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల అమలులో పారదర్శకత , సమర్థత ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డి శ్రీనివాస్, స్టాఫ్ నర్స్ సుమలత, ల్యాబ్ టెక్నీషియన్ వెంకన్న,తదితరులు ఉన్నారు.

## కులం పేరుతో దూషించిన 5 గురికి ఆరు నెలల సాధారణ జైలు శిక్ష మరియు ఒక్కొక్కరికి రూ500 జరిమానా వీధించిన గౌరవ స్పెషల్ సెషన్ కోర్టు న్యాయమూర్తి కుమార్ వివేక్

## 9 మంది సాక్షుల విచారణ.

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : కేసు నమోదు మొదలు దర్యాప్తు, సాక్షుల వాంగ్మూలం విచారణలో కృషి చేసిన పోలీసు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.

వివరాలలో

టాక్లి గ్రామము బేల మండలానికి చెందిన బాధితుడు కనక మారుతి వయస్సు 47లు తేది 13.06.2023 రోజు ఉదయం 8 గంటలకు తను జునుగురే నరేంద్ర యొక్క చేను కౌలుకు తీసుకొని చేనులో విత్తనాలు వేస్తుందంగా నేరస్తులు అదే గ్రామానికి చెందిన A1.బండేకర్ సాకారం, A2 బండేకర్ శంకర్, A3.బండేకర్ మంగేష్, A4.బండేకర్ తెజెస్, A 5.బండేకర్ మంగల, అందరూ కలిసి బాధితుడు కనక మారుతి కి విత్తనాలు వేయకుండా ఆడ్డ పడి కులం పేరుతొ తిట్టి, గల్లా పట్టుకొని చేతులతో కొట్టినారు. అని బేల పోలీస్ స్టేషన్ నందు రిపోర్ట్ చేయగా Crime No.57/23, తో అండర్ సెక్షన్ 294(b), 323, 506, IPC. Sec 3(1)(S) SC/ST r/w IPC act act of P. S. Bela లో కేసు నమోదు చేసి, అప్పుడు ఉన్నా ఆదిలాబాద్ DSP వి. ఉమేందర్ గారు విచారణ జరిపి చార్జ్ షీట్ దాఖలు చేయగా, లైజన్ ఆఫీసర్ శ్రీ.జి. పందరి మరియు కోర్టు డ్యూటీ పోలీస్ ఆదికారి ఏం ఏ. జమీర్ లు. (9) మంది సాక్షులను కోర్టు నందు హాజరుపరచగా పబ్లిక్ ప్రాసుకుటర్ శ్రీ. ముస్కు రమణ రెడ్డి గారు నేరాన్ని రుజువు చేయించగా కుమార్ వివేక్ స్పెషల్ సెషన్ కోర్టు న్యాయమూర్తి తీర్పును వెలువరిస్తూ ముద్దాయిలకు ఐదుగురికి ఆరు నెలలు సాధారణ జైలు శిక్ష మరియు ఒక్కోకరికి 500 రూపాయల మొత్తం 2500/ జరిమానా విధించడం జరిగింది.

అని కోర్టు లైజన్ అధికారి జి. పందరి తెలిపారు. నిందితుడికి శిక్ష పడడంలో పోలీసు యంత్రాంగం సాక్షులను ప్రవేశ పెట్టడంలో, కేసు విచారణ చేయడంలో, కృషి చేసిన పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐ.పి.ఎస్. ప్రత్యేకంగా అభినందించారు.

## బాలశక్తి కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

అమృత తెలంగాణ నిర్మల్ న్యూస్ : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన బాలశక్తి కార్యక్రమం కింద సోమవారం నిర్మల్ పట్టణంలోని ఈద్గాామ్ చౌరస్తాలోని ప్రభుత్వ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఆర్థిక సాక్షరతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీ రామ్ గోపాల్ మాట్లాడుతూ, రాష్ట్రంలోనే మొదటిసారిగా నిర్మల్ జిల్లాలో బాలశక్తి కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టడం గర్వకారణమన్నారు. ప్రతి విద్యార్థికి బ్యాంకింగ్ పద్ధతులు, ఆర్థిక నైపుణ్యాలపై అవగాహన అవసరం అని తెలిపారు. నేటి డిజిటల్ యుగంలో సైబర్ మోసాల ప్రబల నేపథ్యంలో ఆర్థిక జాగ్రత్తలపై విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బార్టర్ వ్యవస్థ నుండి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పాటుకు దారితీసిన పరిణామాలపై, ఆర్‌బీఐ పాత్ర, బ్యాంకుల జాతీయీకరణ అవసరం వంటి అంశాలపై సమగ్ర సమాచారం అందించారు. అలాగే, సేవింగ్స్ అకౌంట్లు (SB), రికరింగ్ డిపాజిట్ (RD), టర్మ్ డిపాజిట్ (TDR), కరెంట్ అకౌంట్లు (CA) వంటి ఖాతాల రకాలపై వివరించారు. బ్యాంకు కస్టమర్, నాన్ కస్టమర్ మధ్య తేడాలు, బ్యాంకింగ్ సేవలపై స్పష్టతనిచ్చారు. చెక్కుల జాగ్రత్తలు, రుణాల వర్గీకరణ, మూడవ పార్టీకి చెక్కులిచ్చే విషయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బేరర్, ఆర్డర్, స్టేల్, అవుట్‌డేటెడ్ చెక్కుల విషయాలను వివరించారు. భద్రతతో కూడిన రుణాలు (హోం, గోల్డ్, బిజినెస్, ఎడ్యుకేషన్), భద్రత లేని వ్యక్తిగత రుణాల మధ్య తేడాలపై అవగాహన కల్పించారు. అలాగే, ఆర్థిక విధానాలు, డిజిటల్ లావాదేవీలు, రిజర్వ్ బ్యాంక్ విధానాలు (మానిటరీ పాలసీ, క్రెడిట్ పాలసీ, సిఆర్ఆర్, ఎస్ఎల్ఆర్, రెపో రేట్, రివర్స్ రెపో రేట్) క్యాసా డిపాజిట్లు, వడ్డీ రేట్లు తదితర అంశాలపై విద్యార్థులకు వివరించారు. సైబర్ భద్రత నేపథ్యంలో ఓటీపీ, నెట్ బ్యాంకింగ్ పాస్‌వర్డ్, సీవీవీ నంబర్లు ఇతరులతో పంచుకోవద్దని, సైబర్ మోసాల నుంచి ఎలా కాపాడుకోవాలో సూచనలు అందించారు. NEFT, RTGS, IMPS లావాదేవీలను వివరించారు. విద్యార్థులు ఆసక్తితో పాల్గొని ప్రశ్నలు అడిగి తగిన జ్ఞానం సంపాదించారు. ఈ కార్యక్రమంలో DTDO అంబాజీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## ప్రజావాణిలో 114 దరఖాస్తులు స్వీకరణ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆధ్వర్యంలో నిర్వహణ

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ అదిలాబాద్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ట్రెనీ కలెక్టర్ సలోని లు పాల్గొని, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల దరఖాస్తులను స్వీకరించారు ఈ సందర్భంగా మొత్తం 114 దరఖాస్తులు స్వీకరించగా, భూ సమస్యలు, పెన్షన్లు, విద్యుత్ సమస్యలు, విద్య, వైద్యం తదితర విభాగాలకు సంబంధించినవిగా తెలిపారు. అర్జీలను సంబంధిత అధికారులకు అందజేసి, వాటిని క్షుణ్ణంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ గ్రీవెన్స్ లో rdo స్రవంతి, ఆయా శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు ఉన్నారు



## జాన్వీకపూర్ కి మళ్లీ షాక్ ఇచ్చిన యూనిట్!



ఆ సినిమా విడుదల వాయిదాతో జాన్వీ కపూర్ ఇబ్బంది పడుతోందా? కొత్త ఏడాది ఆరంభంలోనే అమ్మడికి ఇక్కట్లు తప్పడం లేదా? అంటే సన్నివేశం అలాగే కనిపిస్తోంది ఆ సినిమా విడుదల వాయిదాతో జాన్వీ కపూర్ ఇబ్బంది పడుతోందా? కొత్త ఏడాది ఆరంభంలోనే అమ్మడికి ఇక్కట్లు తప్పడం లేదా? అంటే సన్నివేశం అలాగే కనిపిస్తోంది. ప్రస్తుతం జాన్వీ కపూర్ లో బాలీవుడ్ లో 'పరమ్ సుందరి', 'సన్నీ సంస్కారీకి తులసీ కుమారీ'లో నటిస్తోంది. వీటితో పాటు తెలుగులో రామ్ చరణ్ హీరోగా నటిస్తోన్న 16వ చిత్రంలోనూ నటిస్తోంది. అయితే ఏప్రిల్ లో రిలీజ్ కావాల్సిన 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారీ' మరోసారి వాయిదా పడింది. అనుకున్న టైమ్ లో షూటింగ్ పూర్తి కాకపోవడంతో వాయిదా వేసారు. ఈ సినిమా ఇంకా 25 రోజులు షూటింగ్ పూర్తి చేయాల్సి ఉంది. దీంతో ఈ సినిమా ఎప్పుడు షూటింగ్ పూర్తవుతుంది? ఎప్పుడు రిలీజ్ అవుతుంది? అన్న దానిపై మరోసారి నీలి నీడలు కమ్ముకున్నాయి. అయితే ఈ సినిమా ఇలా వాయిదా పడటం కారణంగా జాన్వీ కి ఇతర సినిమాలతో డేట్లు క్లాష్ అవుతున్నాయట. ముఖ్యంగా రామ్ చరణ్ తో నటిస్తోన్న సినిమా షూటింగ్ కి అంతరాయం ఏర్పడుతుందట. జాన్వీ కపూర్ 25 రోజుల్లో 15 రోజుల పాటు కంటున్యూగా షూటింగ్ కి హాజరవ్వాల్సి ఉందట. అయితే చరణ్ సినిమాకి కేటాయించిన డేట్లలోనే ఈ 15 రోజులు కూడా క్లాష్ కి వస్తున్నాయట. దీంతో జాన్వీ కపూర్ కి ఏం చేయాలో అర్థం కాని సందిగ్ధంలో పడిందంటున్నారు. ఒకే సమయంలో ముంబై టూ హైదరాబాద్ తిరగడం సాధ్యం పడదు. రెండు సినిమాల షూటింగ్ ఒకే చోట అయితే ఇబ్బంది ఉండదు 'సన్నీ సంస్కారీ కి తులసీ కుమారి' షూటింగ్ లను ఇప్పటివరకూ అలాగే బ్యాలెన్స్ చేసుకుంటూ వచ్చింది. కానీ రామ్ చరణ్ సినిమా షూటింగ్ హైదరాబాద్ లో జరుగుతుంది కాబట్టి వీలు పడదు. ఈ నేపథ్యంలో డేట్లు క్లాష్ అవ్వకుండా చరణ్ మేకర్స్ నో, హిందీ సినిమా వాళ్లనే సర్దుబాటు చేయమని అడగాల్సిన పరిస్థితి. డిలే కారణంగా వాయిదా వేసారు కాబట్టి ఈ విషయంలో బాలీవుడ్ మేకర్సే వెనక్కి తగ్గాల్సి ఉంటుంది. ఇప్పటికే చరణ్ సినిమాకి సంబంధించి జాన్వీ షెడ్యూల్ ఫిక్స్ అయింది.

## టెంపర్ బ్యూటీ మరణ వార్తలు.. అసలు మ్యాటర్ ఇదే!

నోరా ఫతేహి గురించి తెలుసుకునేందుకు చాలా మంది ఆమెను సోషల్ మీడియా ద్వారా పలకరించారు. పుట్టిన రోజు వేడుకల్లో భాగంగా బంగీ జంపింగ్ చేసేందుకు ప్రయత్నించిన నోరా ఫతేహి ప్రమాదవశాత్తు మరణించింది అంటూ సోషల్ మీడియాలో పుకార్లు వచ్చాయి. అందుకు సంబంధించిన ఒక వీడియో సైతం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. అడవిలో చేసిన ఆ జంపింగ్ సమయంలో ప్రమాదం జరిగి మహిళ కింద పడ్డట్టుగా వీడియోలో ఉంది. ఆ వీడియోలో ఉన్న వ్యక్తి నోరా ఫతేహి అన్నట్లు అనిపిస్తుంది. దాంతో ఆమె ఫ్యాన్స్‌తో పాటు నెటిజన్స్ అంతా షాక్ అయ్యారు. నోరా ఫతేహి గురించి తెలుసుకునేందుకు చాలా మంది ఆమెను సోషల్ మీడియా ద్వారా పలకరించారు దుల్లగొడుతున్నాం ప్రమాదం జరిగినట్లు చూపించిన వీడియో మార్ఫింగ్ అయ్యి ఉంటుందని మొదటి నుంచి కొందరు అంటున్నా, అలా చేయాల్సిన అవసరం ఎవరికి ఉందని కొందరు ఆందోళన వ్యక్తం చేశారు. మొత్తంగా ఎన్టీఆర్ టెంపర్ సినిమాలో ఐటెం సాంగ్ చేసి తెలుగు ప్రేక్షకులకు సైతం సుపరిచితురాలైన బాలీవుడ్ బ్యూటీ నోరా ఫతేహి చనిపోయిందనే వార్తలు ప్రముఖంగా వచ్చాయి. కొన్ని గంటల్లోనే వార్తలు దావానంలా వ్యాప్తి చెందడంతో వెంటనే ఆమె టీం స్పందించింది. సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను నమ్మవద్దు అంటూ వారు పేర్కొన్నారు. ఆ వీడియోలో ఉన్నది నోరా కాదని వారు క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతం నోరా ఫతేహి తన పుట్టిన రోజు వేడుకలను జరుపుకుంటుంది. సోషల్ మీడియా ద్వారా తన పుట్టిన రోజుకు సంబంధించిన ఫోటోలను వీడియోలను షేర్ చేస్తూ వచ్చింది. దాంతో సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం నిజం కాదని మరోసారి క్లారిటీ వచ్చింది. కొందరు కావాలని ఆ వీడియోను మార్ఫింగ్ చేశారని, అలాంటి పనులు చేయడం ద్వారా సెలబ్రెటీల అటెన్షన్ దక్కించుకోవచ్చు అని భావిస్తున్నారేమో. కానీ పుకార్లను వ్యాప్తి చెందించడం ద్వారా సదరు సెలబ్రెటీ ఫ్యాన్స్, సన్నిహితులు ఎంతో ఆందోళనకు గురి అవుతారనే విషయాన్ని గుర్తించాల్సిన అవసరం ఉంది కెనడాలోని టొరంటోలో పుట్టిన నోరా ఫతేహి బాలీవుడ్‌లో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చి సక్సెస్‌లను దక్కించుకుంది. మొరాకో





సంతతికి చెందిన ఫ్యామిలీలో పుట్టిన నోరా ఫతేహి యార్క్ విశ్వవిద్యాలయంలో రాజకీయ శాస్త్రంలో అంతర్జాతీయ సంబంధాలను అభ్యసించి గ్రాడ్యుయేషన్ దక్కించుకుంది. బాలీవుడ్‌లో సినిమాలతో అలరించిన నోరా చాలా సార్లు తాను భారతీయురాలిని అనే భావన కలుగుతుందని చెప్పుకొచ్చింది. బిగ్ బాస్ 9లో పాల్గొనడం ద్వారా పాపులారిటీని సొంతం చేసుకుంది. ప్రస్తుతం కాంచన 4 సినిమాతో పాటు మరో రెండు మూడు సినిమాల్లో నటిస్తోంది. తెలుగు ప్రేక్షకులకు ఐటెం సాంగ్స్‌తో చేరువ అయిన నోరా ఫతేహి టాలీవుడ్‌లో ముందు ముందు మరిన్ని సినిమాల్లో నటించాలని కోరుకుంటున్నట్లు చెప్పుకొచ్చింది.

## చెప్పుతో కొట్టాల్సింది.. 'దంగల్' నటికి నిర్మాత సలహా!

అయితే టాలీవుడ్ లో కాస్టింగ్ ఏజెంట్లు 'ఏదైనా చేయడానికి సిద్ధంగా ఉన్నావా?' అని పదే పదే రెచ్చగొట్టారని ఫాతిమా వ్యాఖ్యానించారు. 'దంగల్' ఫేం ఫాతిమా సనా షేక్ దక్షిణాదిన తనకు కాస్టింగ్ కౌచ్ ఎదురైందని వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. అయితే ఆ సమయంలో నిర్మాతను చెప్పుతో కొట్టాల్సిందని తెలుగు నిర్మాత ముత్యాల రాందాస్ అన్నారు. కమిట్ మెంట్ అడిగిన నిర్మాతను నిలదీయాల్సిందని, చెప్పుతో కొట్టి, ఆ తర్వాత వేధింపుల నిరోధక కమిటీకి ఫిర్యాదు చేసి ఉండాల్సిందని రాందాస్ అన్నారు. తెలుగు సినీపరిశ్రమలో లైంగిక వేధింపుల అంశంలో బాధితుల తరపున కమిటీలు పని చేస్తున్నాయని కూడా ముత్యాల రాందాస్ తెలిపారు. ఆమిర్ ఖాన్ 'దంగల్' చిత్రంతో ఆరంగేట్రం చేసిన ఫాతిమా సనా షేక్, టాలీవుడ్‌లో కాస్టింగ్ కౌచ్ గురించి కొన్ని సంచలన వ్యాఖ్యలు చేసారు. ఫాతిమా బాలీవుడ్ బబుల్ తో మాట్లాడుతున్న ఇంటర్వ్యూ క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. దక్షిణాదిన నిర్మాతలు, కాస్టింగ్ ఏజెంట్లతో తన అనుభవాలను షేర్ చేసుకుంది. తాను బాలీవుడ్ లో అడుగుపెట్టక ముందు అవకాశాల కోసం తొలిగా దక్షిణాదిన ప్రయత్నించానని, అక్కడ నటిస్తే బాలీవుడ్ లో అవకాశాలు సులువుగా వస్తాయని ఆశించానని ఫాతిమా అన్నారు. మరో మసాలా సినిమాకి సీక్వెల్! అయితే టాలీవుడ్ లో కాస్టింగ్ ఏజెంట్లు 'ఏదైనా చేయడానికి సిద్ధంగా ఉన్నావా?' అని పదే పదే రెచ్చగొట్టారని ఫాతిమా వ్యాఖ్యానించారు. నేను కష్టపడి పనిచేస్తానని, పాత్రకు అవసరమైనది చేస్తానని వారికి చెప్పానని తెలిపింది. అయినా కాస్టింగ్ ఏజెంట్ పదే పదే అదే విషయం రిపీట్ చేసాడు. నేను మూగదానిని అయిపోయాను అని ఫాతిమా అన్నారు. హైదరాబాద్ లో పెద్ద, చిన్న నిర్మాతలు కాస్టింగ్ కౌచ్ గురించి చాలా బహిరంగంగా మాట్లాడుతారని తెలిపింది.




## నేను ఇడ్లీ బ్యూటీని..మూడు పూటలైనా నో ప్రోబ్లమ్!



సంవత్సరాలుగా సినిమాలు సెట్స్ లో షూటింగ్ దశలోనే ఉన్నాయి. నిధి అగర్వాల్ కెరీర్ లో నెమ్మదిగా సాగుతోన్న సంగతి తెలిసిందే. చెప్పుకోవడానికి చేతిలో 'హరి హర వీరమల్లు', 'రాజాసాబ్' లాంటి అగ్ర హీరోల చిత్రాలున్నా? వాటి రిలీజ్ విషయానికి వచ్చే సరికే ఏం చెప్పాలో తెలియని పరిస్థితి. సంవత్సరాలుగా సినిమాలు సెట్స్ లో షూటింగ్ దశలోనే ఉన్నాయి. ఆ ప్రాజెక్ట్ లపై నిధి చాలా ఆశలు పెట్టుకుంది. వాటితో సక్సెస్ అందుకుని బిజీ భామగా మారాలని చూస్తోంది. మరి ఈ ప్రయత్నం ఎంత వరకూ సక్సెస్ అవుతుందో చూడాలి. ఏం జరుగుతుంది? రెండు సినిమాలపై అంచనాలైతే భారీగా ఉన్నాయి. సక్సెస్ అయితే నిధి కి కలిసొచ్చే అవకాశాలు ఎక్కువ గానే ఉన్నాయి. ఆ సంగతి పక్కన బెడితే తాజాగా నిధి అగర్వాల్ కి ఇడ్లీ అంటే ఎంత ఇష్టమో ఎంత ఇష్టమో బయటకు వచ్చింది. ఆహార పదార్థాల్లో ఏది ఇష్టం అంటే? అమ్మడు వెంటనే ఇడ్లీ అని సమాధానం ఇచ్చింది. ఇడ్లీ ఉదయమే కాదు..మధ్యాహ్నం లంచ్ లో ...రాత్రి డిన్నర్ లో పెట్టినా ఇష్టంగా ఆరగిస్తుందిట. ఇంట్లో ఇడ్లీ ఉంటే ఇంకే పదార్థాలు అవసరం లేదుట. మూడు పూటలు ఇడ్లీ తినేసి సంతోషంగా ఉంటానంటోంది. సాధారణంగా ఇడ్లీ అంటే చాలా మంది ఇష్టడరు. కానీ నిధి అగర్వాల్ మాత్రం అలాంటి వాళ్లకు భిన్నం అంటోంది. ఇడ్లీ ఆరోగ్యానికి మంచిందంటోంది. ఇడ్లీ ఎక్కడ చూసినా నోరూరిపోతుందిట. ఇడ్లీ తర్వాత ఫ్రెంచ్ ఫ్రైస్ వీక్ నెస్ గా చెప్పుకొచ్చింది. డైటింగ్ వల్ల వాటికి దూరంగా ఉండాల్సి వచ్చినప్పుడు చాలా బాధపడుతుందిట.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com